Regd No N.44
M. 3515

విడిప్రతిక ౧-౹-౩

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ తా. ౯. ౧౯౪౫ స్వభాను మాఘ బ. ౩ [౧౯-౨-౧౯౪౫] సోమవారము ● సంచిక ౭౪

విమానదాడి బర్లినును ఊపివేసింది

౧౦౦౦ విమానాలతో ౨౫౦౦ టన్నుల బాంబుల వర్షం

గత మంగళవారమునాడు ఇంగ్లీషు అమెరికా మిత్రమండలివారు ౧౦౦౦ విమానాలను జర్మనీ ముఖ్యపట్టణమగు బర్లిన్ నగరముపై బాంబులువేయుటకై పంపించిరి. ఆవిమానాలు ౨౫౦౦టన్నుల బరువుగల బాంబులను మోసుకొనిపోయి బర్లినుపై వదలినవి. జనవరి ౨౫వ తేదీనాడు ౧౦౦౦ విమానాలు దాడిని చేసియుండిరి. అప్పుడు ౨౩౦౦ టన్నుల బాంబులను వదలియుండిరి. యింతవరకు బర్లిన్‌పై జరిగిన దాడులలో అదియే చాలాగొప్పది. ఇది మంగళవారమురాత్రి జరిగిన సంఘటన. బాంబుల మూలమున నగరంలో కాలినవస్తువులమాట ఆకాశమునిండిపోయేను ఆకాశములో ౨౦ ౦౦ అడుగులయెత్తువరకు మంటలు రేగినవని అంటున్నారు. ఇక కలిగినన‌ష్టమెంత పూర్వపు దాడిలో కంటె యెక్కువనష్టం కలిగినదని అంచెనా వేసున్నారు.


ఈ ౧౦౦౦ విమానాలదాడికైన వ్యయప్రయాసములను ఇట్లువర్ణించుచున్నారు. దీనిని సిద్ధముచేయుటకు ౬౦౦౦౦ మంది కష్టినారు. ప్రతివిమానానికి ...

నలు ౧౦౦మైళ్ళ పొడవున లాటివియాలో ప్రవేశించి అందు జర్మనులను వీలులేకుండా తుడిచివేయ ప్రయత్నించుచున్నారు. వందలకొలదివిమానాలును ఆకాశమంతా ఆవరించుకొని జర్మనులను వ్యష్టపరచుచున్నవి. యూగ్రోస్లావ్ యుద్ధరంగములో గతగురువారమునాడు ... అనే పట్టణం రష్యావారు పట్టుకొన్నారనియు ౫,౦౦౦౦ జర్మను సిపాయిలు చంపబడినారనియు ౧౧౦౦౦ ఖైదీలైనారనియు స్టాలిన్ నియంత ప్రకటించినాడు. రష్యాలోని యూగ్రోస్లావ్ రంగములో జర్మనుసైన్యమింకా చాలా యున్నది. కాని దానిచుట్టుపరవ్యూహ సేనలు చుట్టివేసినారట. దానిని సంపూర్ణముగా నాశనము చేయుటకు రష్యావారు ప్రయత్నించుచున్నారట — ఇటలీరంగములో రోమునగర సమీపములో ఘోరయుద్ధమింకను జరుగుచునే యున్నది. ఇప్పుడు కాస్సినోపట్టణమువద్ద జర్మనులనుచూ అమెరికా సైన్యాలనుచూ యుద్ధము జరుగుచున్నది. కాస్సినోలోని ప్రాచీన ప్రసిద్ధ క్రైస్తవ దేవాలయములో జర్మనుసైన్యం ...

వారినుండి జర్మనులాగుకొనిన ప్రాంతాలన్నింటిని ఇటలీరంగములో మరలా బ్రిటిషు వారు వాపసు పట్టుకొన్నారట. అడుగడుగునకు గొప్ప సంగ్రామములోచేసిమందుగనులతో నాటబడిన భూమినుండి ముందుకుసాగుటకు చాలా ప్రయత్నాలు మిత్రమండలి చేస్తున్నది జర్మనులుగట్టిగా ప్రతిఘటించుచున్నారు. ఇటలీరంగములోజర్మనుసేనలను కెస్సల్ రింగ్ అనే మహాసేనాని నడుపుచున్నాడు. అతడు కొత్తపోటుమిత్రమండలిపై పొంచుట సిద్ధపడుచున్నాడని అనుకొంటున్నారు. కాస్సినోరంగములో ఉభయ పక్షాలవారు ౩ గంటలు యుద్ధవిరామము చేసినారు ఉభయులు తమచచ్చినసిపాయిల శవాలను తీసికొనిపోయినారు. ఇదేరంగములో అమెరికనులవశములో ఉండిన కన్రోకటిరానేస్త యని జర్మనులాగుకొన్నారు. జర్మనులు గంట గంటకొకవిమానదళాన్ని గాలితరంగాలవలె మిత్రమండలి సైన్యాలపై పంపి బాంబులు వేయించిరి. మరియు టాంకులతోఅగ్నిమాపకలలోను మిత్రమండలిపై గట్టిప్రయత్నము చేసిరి. కెసర్లింగు జర్మనుసేనలను గట్టిప్రయత్నముతోనడిపించుచు గట్టిదెబ్బలను వేయుచున్నాడు. కాని మిత్రమండలి సైన్యము ...

బర్మారంగము

బర్మారంగములో జపానువారుకూడా ...



వైస్రాయిగారి మహోపన్యాసము

- కాంగ్రెసుదాసోహం అనవలెను
- జెయిలు యథాప్రకారం మూతపడియుండును
- బ్రిటిషువారి వాగ్దానాలట్లే ఉన్నవి

తుదకు వైస్రాయిబహద్దర్ వేవెల్ ప్రభువులుంగారు ఢిల్లీశాసనసభలో ఉపన్యాసం వదలినారు. ఇదే వారి ప్రథమరాజకీయోపన్యాసం దాని సారాంశమేమంటే కాంగ్రెసుబ్రిటిష్ సర్కారు కాళ్లమీదపడి తప్పైంది దేవరా క్షమించండి అని యేడ్చేవరకు కాంగ్రెసునాయకులనువదలరు. దేశపరిస్థితులలో మార్పేమిన్ని లేదు.

ఢిల్లీలోని శాసనసభలో ౧౭ ఫిబ్రవరినాడు వైస్రాయిబహద్దరుగా ఉపన్యసించినారు. ...

నేటి రాత్రి

ఉషాకళ్యాణము

తెలుగు భాషయందు అసమానమై, అపూర్వమైన చిత్రము. దీనిని చూచి మీరు ఆనందము నందుటయే గాక గుణపాఠమును గూడ పొందెదరు.

పాత్రధారులు. రాధాకృష్ణయ్య, భానుమతి, పద్మావతి, సాలిగ్రామ్
...

ఆర్గస్ టాకీస్

ప్రదర్శనము సాయంకాలము 6-30 ఘంటలకు రాత్రి 10 ఘంటలకు

టిక్కెట్టుధరలు ... 0-8-0 ... 0-5-0 ... 0-8-0 ... 1-0-0

నారాయణగూడాకొత్త సమీపమున హిమాయత్ నగర్ రోడ్

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర మాఘ బ॥ ౧౨ సోమవారము

స్వాగతము

మన తెలంగాణ దిన పత్రికకు స్వాగతం సుస్వాగతం. ఇదేవిధంగా తెలంగాణము లోని తెనుగువారంతా అంటారోలేదో? అనవలసినదని కోర్తున్నాము. కాని మన తెనుగువారికి కొన్ని చెడ్డఅలవాట్లు యేర్పడినవి. నాటకాల ప్రకటనలవలె పత్రికలు ఉచితముగా పంచిపెట్టవలెనని వారనుకొంటారు. ఇది చాలాపొరపాటుబుద్ధి. ఎవ్వరైనా ఒక్కరు తెప్పించితే దాన్ని వీలైనంతమంది ఉచితంగా చదువుకొని పోతారు. హైదరాబాదు రాష్ట్రములోని తెనుగువారిలో మరొక విశిష్టతకలదు. ఉర్దూపత్రికలు చదివితే అదొక దర్జా అనుకొంటారు. పైగా చాలామంది తెనుగువారికి ఉర్దూచదివేది బాగావస్తుంది. తెనుగు సరిగారాదు. మన ఉస్మానియా విద్యావిధానంకూడా యీబుద్ధికి బాగాపట్టుదలతో తోడ్పడుతుంది. తెనుగువారిలో తండ్రికొడుకులు అన్నదమ్ములు, బావమరుదులు నాయకులుకూడా పరస్పరం ఉర్దూలో సలక్షణముగా, సస్వరముగా మాట్లాడుకుంటూఉండుటను మేము దినమున్నూ వింటూఉన్నాము. ఇట్టి వాతావరణమే తెనుగు పత్రికలకు, రచనలకు, వాఙ్మయానికి చాలా ప్రమాదకరమైయున్నది.

బ్రిటిషిండియాలోని దినపత్రికలు హైద్రాబాదు రాష్ట్రవార్తలను సరిగా ప్రకటించక నిర్లక్ష్యము చేయుచుండెను. ఇక్కడ పోటీదినపత్రిక వచ్చినతర్వాత కాస్త చురుకుగా ఇక్కడి వార్తలనుప్రకటిస్తారేమో అని అనుకొందుము. ఇక్కడి రచయితలకు బయట స్థానము లేకుండినచో ఇప్పుడీదినపత్రికలో స్థానములభించునని అనుకొందుము. ఈవిధముగా తెలంగాణపత్రిక ఉపకరించునదగుచున్నది. ఈ పత్రికలో ప్రపంచవార్తలన్నియు ఒకదినము ముందుగానే ప్రకటింపబడును. పైగా ఈ రాష్ట్రవార్తలు పూర్తిగా ఉండును. అందుచేత ఈ రాష్ట్రమువారు బయటినుండి తెనుగు దినపత్రిక లికముందు తెప్పించుకొనవసరముండదు.

"మహావేశమును" మన "కవిశేఖరుడు" "అర్థించి" నాడు అని తెలంగాణ పత్రికా సంపాదకీయములో వ్రాసినారు మనకు కవిశేఖరుల కొదువ లేదు. కవితా విశారదులుకూడా మన లోఉన్నారు. అర్థించుటకు లోపము లేదు. తెనుగువారికి మహావేశము కోరుకోవలసిన అవసరంలేదు. అది వారిలో నైజగుణమై యున్నది. అది తక్కువై కార్యదక్షత యెక్కువ కావలెనని శాసించే (అరించేవారుకాదు) కవిరాజులు కావలెను.

తెలంగాణపత్రిక కాస్తవెనుకబడి రెండవ రాష్ట్రీయ దినపత్రిక యనిపించుకొనునేమోఅని తలచియుంటిమి. ప్రథమాంధ్రరాష్ట్రీయ దినపత్రిక యిదే యని స్థిరపరచుకొనెను. శ్రీబుక్కపట్టణము రామానుజాచారిగారు దీనికి సంపాదకులైనారు. అందు విశిష్టతకలదు. వారికి ఆర్భాటములేనందునను, ప్రకటనముచేసుకొననందునను వారికి తెనుగు సరిగా రాదేమోఅని కొందరు తప్పుడు ప్రచారమును సందుగొందులలో చేయుచున్నారని వింటిమి. అట్టి ప్రచారమే అజ్ఞానవిలసనము. శ్రీమాన్ రామానుజాచారిగారిది బుక్కపట్టణ వంశమని యెరుగవలెను. బుక్కపట్నం వారి యింట్లో గాటిగుంజలు కవనము చెప్పునని ప్రతీతి. సలక్షణమగు తెనుగును రామానుజాచారిగారు వ్రాసినారు. మాపత్రికలోనే పూర్వము పలుమారు సారస్వత విమర్శలు వ్రాసియుండిరి. వారు పత్రికారంగములోనే ఇంచుమించు ౨౦ ఏండ్ల కాలమును గడిపినారు ఆంగ్లాంధ్ర రచనలందు సవ్యసాచి. కుటిలమన్నది వారిలో ఏ కోశమందును ఎంత వెదకినను కానరాదు. వారికి శ్రీ మాడపాటి హనుమంతరావుగారు సహాయులగుట చాలా ఉత్సాహజనకము. హనుమంతరావుగారు చాలా అనుభవముకలవారు. చక్కని భాషాసామర్థ్యముకలవారు. ఇట్టివారి ప్రాపకములో ఈదినపత్రిక నడచుచున్నది.

అన్నీ బాగానే ఉన్నవికాని ఈ సందర్భములో ఒకచిన్న సందేహం బాధిస్తున్నది. ఉర్దూపత్రికలను పట్టణాలలో, నగరాలలో, తాలూకా ప్రధాన స్థలాలలో చదువుతారు. పల్లెలలో చదివేవారు చాలా చాలా అరుదు. కావున ఉర్దూవారి కిబ్బందియుండదు. కాని తెనుగు పత్రికలు చదివేవారంతా పల్లెటూరివారు. పల్లెటూళ్ళకుటప్పా సరిగాపోదు. వారాని కొకమారు తప్పకుండా పోతే చాలా అనుగ్రహంగా ఉండేది. కాని చందమామను చూచినట్లుగా లేక పక్షాని కొకమారైనా టప్పా జవానుయొక్క దివ్య సుందర ముఖారవిందాన్ని చూచే నోమును వేలకొలది గ్రామాలు నోచుకోలేదు. ఇది ఇతరుల అనుభవమేకాక మా అనుభవముకూడాఅయియున్నది. హైద్రాబాదు రాష్ట్రములో ౫౦౦౦ జనసంఖ్యకు మించిన పట్టణాలు ౧౫౦ వరకుండును కాని ౨౨౦౦౦ వరకు పల్లెలీ రాష్ట్రములో ఉన్నవి. వీరికి టప్పాసౌకర్యమవసరం లేదా? టప్పాఛార్జీలు రెండంతలుచేయవచ్చును. కాని ప్రతిగ్రామానికి వారానికి రెండుమారులైనా టప్పాపోవు యేర్పాటుచేసినారా? ఈలోపాన్ని సవరించుటకై ప్రభుత్వాన్ని ప్రజలు ఈ ౨౦ ఏండ్లనుండి కోరుతునే ఉన్నారు. కాని యల్లప్పు గొంగడివలెనేఉన్నది ప్రజలకోరిక. తెనుగు దినపత్రికను గోలకొండ పత్రిక వారెందుకు సాగించక పోయిరి అని పలువురు పలుమారులు విచారించినారు. దానికి లోపలి కారణాలు బయటికారణాలు చాలాకలవు. బయటి కారణాలలో తెలంగాణ తెనుగువారి ఆంధ్రవినుకత్వము టప్పా వారిగ్రామవిముఖత్వమున్నూ ప్రబలకారణాలని ఈ సందర్భములో తెలుపుకొనుచున్నాము.

తెలంగాణమునకు మొదటిగండము అప్పుడే దాటిపోయింది. అది బయటపడక ౩, ౧ందే సెలవును ప్రభుత్వమువారు రద్దుచేసిరని వింటిమి. కాని వెంటనే ప్రభుత్వానికి దయగలిగినది. మళ్ళీ సెలవిచ్చినది. తొలిగండము తప్పితే నూరేండ్లాయుస్సని అంటారు తెనుగు పెద్దలు. అట్లే ఈ పత్రికకు శతమానం దీర్ఘమాయుః అని మేము ఆశీర్వదించుచున్నాము.

తెలంగాణ ప్రారంభోత్సవము

౧౬ ఫిబ్రవరినాడు హైద్రాబాదుస్టేషనురోడ్డునుండి శ్రీమాన్ బుక్కపట్నం రామానుజాచార్యులవారి సంపాదకత్వమున వెలువడు తెలంగాణ అను తెనుగు దినపత్రికయొక్క ప్రారంభోత్సవమును సాయంత్రము ౫గంటలకు రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారిచే జరుపబడెను. వచ్చిన సభ్యులలో ఇ. సీతారాంరావు, రా. సత్యనారాయణ, బి. వెం. శేషయ్య, శ్రీ యం. జే. నాయుడువారిసరోజిని, మా. హనుమంతరావు, యం. నరసింగరావు, అడవిబాపిరాజు, బూ. రామకృష్ణారావు గార్లు, పత్రికల విలేఖరులు నున్నవారుండిరి. శ్రీ బి. ఆర్. చారిగారు రాష్ట్రములో ఉర్దూ పత్రికలు చాలకలవుకాని తెనుగుపత్రిక లేచాలలేకున్నవయని చెప్పిరి. తర్వాత శ్రీ రాజాబహద్దరుగారు ఉర్దూలో ఉపన్యసించుచు రాష్ట్రములో ప్రథమ తెనుగు దినపత్రికను నడుపు గౌరవము ఆచారిగారికి దక్కినదనియు, ఈకాలములో పత్రికలునడుపుట ప్రమాదకరమనియు, ప్రభుత్వానికి కోపం వస్తే గండం, ప్రజలకు తృప్తిలేకపోతేకుయతప్పదనియు, ఉభయమిత్రులుగా వర్తించుట మరీ దుర్ఘటమనియు, తెలుపుచూ తెలంగాణపత్రిక శ్రీరామానుజాచారిగారి ఆయుష్యమంత మూడం తలలేయుమష్యాన్ని పోసుకొని శతవర్షాభివృద్ధిగా వర్థిల్లుగాక! అని దీవించిరి, తర్వాత శ్రీచిపుకులఅప్పయ్యశాస్త్రిగారు మాట్లాడుచు తమకు పత్రికానిర్వహణాపులగూర్చిన అనుభవము చాలదనియుఅయినను తెనుగువారికి ఈరాష్ట్రములో దినపత్రిక లేకపోయెనే అని వారంవారం విచారసాగరమున మగ్నులై యుండిరనియు, అవిచార మీనాటితో తీరినదనియు, తాముసూక్ష్మవర్ణస్వర్గమని మంత్రపుష్పం సమర్పించుచున్నామనియు నుడివిరి. తర్వాత ఆ రామదయ్యంగారు తెనుగులో మాట్లాడుచూ భర్తృహరి శ్లోకాని నీచులారంభించరు మధ్యములారభించి వదలుకొంటారు. ఉత్తములెన్ని విఘ్నాలువచ్చినా వదలరుఅనిచెప్పి శ్రీరామానుజాచారిగారు ఉత్తమవర్గమువారనిచెప్పిరి. అటుపిమ్మట శ్రీ జటుసూర్యనారాయణగారు మాట్లాడవచ్చిరి. వారితల్లిగారు నీవాంధ్రుడవా అనిరి అవును అనివారనిరి. సభలో ఒకరు వారు ఆంధ్రమహాసభాధ్యక్ష సంఘాధ్యక్షులుఅని చెప్పిరి. నైనార్యగారు ఇంగ్లీషులో మాట్లాడుచు హైద్రాబాదులో చాలా ఉర్దూకాగితాలు వెలువడుచున్నవి. (కాటిని పత్రికలనవీలు లేదు) ఒక గోలకొండపత్రిక (సవిధిని నడపేచూవచ్చినది) ఆంధ్రులంటే ప్రభుత్వానికి సరిపడనిపదం. ఈరాష్ట్రం తెనుగువారికి నేటికి దినపత్రిక ఏర్పడినది అదిచాలాసంతోషావహము. మేమందరం దానికి తోడ్పడుతాము అనిచెప్పిరి. తర్వాత డాక్టరు రంగాచారిగారు మాట్లాడుచు నైనార్యగారు తెనుగుతో ఎదరగానేర్చుకొని తెనుగువారికి సహాయపడవలెననియు, దినపత్రికకునిత్యాభివృద్ధి కోరుచున్నామనతెల్పిరి. డీ. టీ. రావుగారు ఛలోక్తిగా (వెంకట)రామునిఆజ్ఞ (ఆయ్యంగారు) వశిష్ఠుని ఆశీర్వాదం(మాడపాటి) హనుమంతునిసేవ ఈపత్రికాభివృద్ధికి శుభశకునాలనిరి. శ్రీమాన్ చ. రంగాచారిగారు స్వాగతపద్యాలు చదివిరి. నాజీకృష్ణారావుగారు తాము మహారాష్ట్రుడైనను ఆంగ్రభార్యకుడైనందునను ఆంధ్రులద్రవ్యంచేతను జీవనం గడుపుచున్నందునను తాను ఆంధ్రుడే అని చెప్పి ఆంధ్రులసంఖ్య, ద్రవ్యము, సహాయసంపత్తి ఈప్రభుత్వానికాయువుపట్టయియుండినదియున్నది అనిచెప్పిరి. శ్రీరామానుజాచారిగారు అందరికిని కృతజ్ఞతలిచ్చుచు అవసరమైతే దగ్గరక్రానిశల్ సడలకొనెదనుకాని తెలంగాణ పత్రికాసేవను ఎన్నటికిన్నీ వదలకొనని తనదృఢసంకల్పమును వెల్లడించిరి. వచ్చినసభ్యులు అతిథులైరి. అందరికిని పండ్లు తాంబూలమిచ్చిరి. మంగళ వాద్యములతో సభ పూర్తిచేసిరి.

యల్. యన్. గుప్తాగారిని హైద్రాబాదు ఆర్థికశాఖకు సహాయకార్యదర్శిగా నియమించినారు.

* *

సరిహద్దుపైధాన్యంయుద్ధం

హైద్రాబాదు సంస్థానములో బీదజిల్లాసరిహద్దుపైన బ్రిటిషిండియా భాగమున్నది. అక్కడికి నాంగరనముగా ధాన్యం అమ్ముటకుగాను కొందరు యుద్ధసన్నాహాలతో ౨౨ ఒడ్లతోను ౧౨౨ంచుల బియ్యంతోను ౬౦ మంది వచ్చిది తోను తుపాకులు, కత్తులు, గొడ్డళ్లతోను ప్రమాణంచెసిరి సరిహద్దునద్ద కరోడుగిరివారు నిరోధించిరి. అక్కడ ముష్టామిష్టి యుద్ధంజరిగెను సోల్జర్లు సహాయానికివచ్చిరి తుపాకులు ప్రేలెను. తుదకు దొంగతనంగా బియ్యంబడ్లను దాటించు నాపార్టీలోని యిద్దరు అరబ్బులు పట్టువడిరి. తక్కినవారు కాలికి బుద్ధిచెప్పి మాయమైరి. బియ్యంబడ్లు అక్కడనే నిలిచిపోయినవి.

ఆదర్శప్రాయమైన సంపన్న కుటుంబ వివాహ మహోత్సవము

శ్రీయుత ఆక్కినేపల్లి జానకిరామారావు జాగీర్దారుగారి కుమారులగు శ్రీనరసింహారావుగారికిని, శ్రీయుత హర్కార వెంకట శ్రీనివాసరావుగారికుమార్తెయగు సౌభాగ్యవతి అంబాబాయమ్మగారికిని ఆదివారం (౪-౫-౧౩౫౩ఫ)నాడు హనుమకొండలో కన్యాదాతగారి గృహమందు మహావైభవముగా వివాహము జరిగెను.

వధూవరులు

వరుడు

వధువు

ఈవివాహ శుభసందర్భమున విద్యుంగు లిరువురును, ప్రజాహిత సంస్థలకు రు ౬౦౦ లు విరాళములుగా ఈక్రిందిసంస్థలకు ఇచ్చిరి.

(౧) వైదిక కళాశాల, హనుమకొండ రు ౧౦౦, (౨) ఆర్యసమాజము హనుమకొండ రు ౧౦౦, (౩) ఆంధ్రమహాసభ వరంగల్లు జిల్లాసంఘము రు ౧౦౦, (౪) రాజరాజ నరేంద్రఆంధ్ర భాషానిలయము హనుమకొండ రు ౧౦౦ (౫) శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయము హైద్రాబాదు రు ౫౦. (౬)వేమన ఆంధ్రభాషానిలయము హైద్రాబాదు రు ౫౦, (౭)బాలికల ఉన్నతపాఠశాల హైద్రాబాదు రు౫౦, (౮) నృపతుంగ మాధ్యమిక పాఠశాల (కట్టాటకు) రు ౫౦. మొత్తము రు౬౦౦.

ఈ వివాహములో వరదక్షిణ తీసికొననుండ శ్రీయుత ఆక్కినేపల్లి జానకిరామారావుగారు ఆదర్శప్రాయులైరి.

మిర్యాలగూడెం తాలుకనుండి

రెడ్డిహాస్టలు రజతోత్సవం నకువచ్చిన విరాళములు

౧ను, ర్యాశ్రీ మేరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డిగారు దేశముఖుగారు వెంగన్నగూడెం		౫౦
౨.	,, ,, వెంకటరామిరెడ్డిగారు దేశముఖు గుంటుపల్లె	౨౫
౩.	,, ,, పాపిరెడ్డిగారు	౨౫
౪	,, మేరెడ్డినారాయణ రెడ్డిగారు. దేశముఖు మారుపాక	౨౫
౫	,, యడవల్లి రామచంద్రారెడ్డిగారు దేశముఖు	౨౫
౬	,, పర్ రెడ్డి లక్ష్మీనరసింహారెడ్డిగారు.	౧౫
౭	,, గార్లపాటి రామకృష్ణారెడ్డి ,,	౨౦
౮	,, కాకము రామచంద్రారెడ్డిగారు	౧౦
౯	,, మేరెడ్డి చెన్నారెడ్డి గారు.	౧౦
౧౦	,, ,, రామకృష్ణారెడ్డి ,,	౧౦
౧౧	,, కేశటి నరసింహారెడ్డి ,,	౧౦
౧౨	,, పాకూరి జోగారెడ్డి ,,	౧౦
మొత్తము		౨౩౫

విరాళములు దయతో నొసంగినందుకు పైదాతలకు ఆహ్వానసంఘ సభ్యులు కృతజ్ఞతావందనములర్పించుచున్నారు.

హైద్రాబాదు రేడియో

తెలుగు కార్యక్రమము

రోజూ-౫నుండి ౫గం౯ని౫ నిమిషాలవరకు. తెనుగులో వార్తలు

ఈక్రింది దినాలలోప్రత్యేకమైన సాయంత్రం ౫నుండి ౫-౩౦వరకు శనివారం ౧౯వ ఫర్వర్దీ౧౩౫౩

ప్రసంగం—

"హైద్రాబాదులో మాననపరిశ్రమ"—శ్రీ టి. వి. సుబ్బారావుగారు

మంగళవారం, ౨౨వఫర్వర్ది ౧౩౫౩

ప్రసంగం—

హైద్రాబాదు—ప్రసంగం.

శనివారం, ౨౬వ ఫర్వర్ది ౧౩౫౩

ప్రసంగం—

'హాస్యరసం'—డాక్టర్ పి. వి రమణయ్యగారు.

మంగళవారం, ౨౯వఫర్వర్ది ౧౩౫౩

'టీకప్పులో తుఫాను'—ఏకాంకిక ప్రదర్శనం

శనివారం, ౩౧ఫర్వర్ది౧౩౫౩

ప్రసంగం—

భారతీయులు రసాయనిక శాస్త్రానికి చేసినసేవ— శ్రీ ఇల్లెందుల సీతారామరావుగారు

బీదరుజిల్లాలోని కర్యాస్, ఉద్గీర్, అష్టి హల్లోటి గ్రామాలలో ప్లేగు ప్రారంభమైనది.

సిరిసిల్లవార్తలు

కాలమానము

(స్వ. వి)

ప్రతిదినము మబ్బులుపడుచున్నవి. అతిశీతలగాలినడచుచున్నది పెక్కచోట్లశిలా వర్షములు కురిసినవిగత పౌర్ణమినాడురామన్నపేట బోయినపల్లి-మర్లపేట- అనంతపల్లి-తడగొండ తాలు సిరిసిల్ల. రాళ్ళవాన కురిసిపోగాను పైరంతా నాశనమైనది ఈసంవత్సరము పన్నుతగులబోతుంది కనుక రైతులంతహాసీలు కచ్చేరీలోపంట కష్టంమనవి పెట్టుకొన్నారు.

నేడు శ్రీగ్రిగ్సన్గారువచ్చెదరని సిరిసిల్లపౌరులు చుట్టుపట్ల ప్రజలుతమకష్టములను తెలుపుకొనుటకైనిరీక్షించి రానందునని రాశ చెందిరి. సిరిసిల్ల తాలూకప్రజలు అదృష్టవశమంచి దైవంవంటి- అమీను గారుపోలీసు మరియున్యాయాధికారిగారు మంచివారులభించిరి లీదలకున్యాయము ... పన్నది. అబద్దపు కేసులకు తావులేదు. న్యాయవాదులకు ఆదాయము తక్కువైనది.

శ్రీవిశిష్టాద్వైత మతప్రచారక సంఘ తృతీయ వార్షికోత్సవము

వరదన్నపేట, (వరంగల్)

ఈ మాఘము ౩-౪-౫లు శుక్ర- శని-ఆది మూడుదినములు వరంగల్ జిల్లాలో వరదన్నపేటలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయములో శ్రీ శ్రీ వంగిపురత్తాచ్చి ఘనవెంకటాచార్యుల అయ్యవార్లంగారి అధ్యక్షతన క్రిందివారి ఉపన్యాసములు మహావైభవముగా గానసభలు హరికథాకాలక్షేపములతో ముగిసినవి.

ఉ వే శ్రీమాన్ మహోపదేశక కందాడై స్వామినాథాచార్యులగారు ద్రావిడవేద ప్రాముఖ్యతను ఉ. వే. శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తులరంగాచార్యులగారు ప్రపత్యుపాయ ప్రాముఖ్యతను ఉ. వే. శ్రీమాన్ సాహిత్యకుశిష్ విద్వాన్ గోవర్ధనం నరసింహాచార్యులగారు విగ్రహారాధనావశ్యకతను గీతాసార సంగ్రహమును ఉ. వే. శ్రీమాన్ శేషభట్టర్ మఠాచార్యులగారు సంఘావశ్యకతనున్నూ ఉ. వే. శ్రీమాన్ సముద్రాల కరగోపాచార్యులుగారు శ్రీవైష్ణవ విధులను విపులముగా చర్చించిరి. ఉ వే. శ్రీమాన్ శేషం శ్రీనివాసాచార్యులగారు శ్రీవైష్ణవ సమయాచార నియమములగూర్చి ఉదహరించిరి. ఇంకా కొందరు పండితోత్తములు ఉపన్యసించిరి.

కార్యదర్శి నివేదికను తెలియపరచి ఈసంవత్సరమునకై ఉ. వే శ్రీమాన్ కందాడై స్వామినాథాచార్యులగారు (గౌరవాధ్యక్షులు) ఉ వే. శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రంగాచార్యులగారు (అధ్యక్షులు) ఉ. వే. శ్రీమాన్ గోవర్ధన నరసింహాచార్యులగారు(గౌరవకార్యదర్శి)ఇంకాకొందరు భాగవతోత్తముల ఉపాధ్యక్ష ప్రచారకులుగా ఎన్నుకొంబడిరి అచ్చటచ్చట ప్రచారకుల నేర్పాటుచేయుట వివాహాది శుభకార్యములందు సభలుజరిపించి ప్రోత్సహించుట గ్రంథాలయముల ప్రచారాభివృద్ధికై ఒక గ్రంథమాలను వెలువరించుట మొదలగు విశిష్టాద్వైత ప్రాశస్త్యము నభివృద్ధిచేయవలయునని ఉపన్యసించిరి.

[illegible]

రాబోవుసంతతిని సంతోషకరమైనదిగను

ఆరోగ్యకరమైనదిగను తయారుచేయును

శిశువులయొక్క మృదువైన జీర్ణకోశములను దృఢపరచును. మరియు వారిని అన్నివిధములైన శిశురోగములనుండి కాపాడును. పండ్లు వచ్చునపుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపించబడినది.

అన్నిచోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

Khan andsons) హైద్రాబాదు - దక్కన్

శ్రీరామకృష్ణ ప్రకృతి చికిత్సాలయము

మునులతోట. రేపల్లె తాలూకా గుంటూరుజిల్లా.

యిచట ఔషధములు ఆపరేషన్లు, యింజక్షన్లతో నిమిత్తము లేకుండ యోగవ్యాయామ, వివిధప్రకృతి చికిత్సావిధానములచే కుష్టు, బొల్లి, ఉబ్బసము, క్షయ, మూర్ఛలు, పిచ్చి, నపుంసకత్వము, వంధ్యత్వము, మరియు సుఖవ్యాధులు మొదలగు మానవులకు సంక్రమించు సమస్తశారీరక, మానసికరుగ్మతలు నివారింపబడును. మరియుస్థూలదేహులు సన్ననివారుగను, దుర్బలశరీరులు బలిష్టులుగను, అందవికారులు సౌందర్యవంతులుగను చేయబడుదురు. సుఖప్రసవమును గోరుగర్భవతులు ప్రసవించుటకు 2-3 మాసములుముందుగా చికిత్సాలయమునకు చేరుకొనవలెను.

వివరములు కోరువారు 0-6-0 పోస్టుబిళ్లలు పంపిన "ప్రకృతి వైద్యము" గ్రంథము పంపబడును.

సరస్వతీ పాకెట్ డిక్షనరి

[illegible]లోనున్న ఉమారి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు పదములకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది [illegible] సాధారణ పెద్దనిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో [illegible], ముఖ్యముగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, [illegible] ఉపయోగకరమైనది. గ్లేజుకాగితాలు. 665 పేజీలు. గిల్టుకాలికో, వెల రు 1-8-0

వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, [illegible].

క్రిష్ణానిషాల్ హేర్ ఆయిల్

రిజిస్టర్డు నెం. [illegible]

ఈ తైలము నుపయోగించిన [illegible] దునకు పుష్టి, కండ్లకు చలువ కలిగించి, నిద్ర తెచ్చి, వెండ్రుకలు రాలుట, ఇంద్రలుప్త [అనగా [illegible]. చుండు మొదలగు దుర్లక్షణములను పోగొట్టి వెండ్రుకలు వృద్ధిపొందునట్లు, ఆకర్షణీయముగా పెరుగుటకు తోడ్పడును.] ఈ తైలము ప్రత్యేక[illegible] [illegible] కూడా వాడినపక్షమున ఒక నెలలోపల వెండ్రుకలు ఆకర్షణీయముగా వచ్చును. ఈ తైల లేపనమున వయసుమీరిన వారుకూడ నవయౌవనులుగ కనబడుదురు. వెల సీసా [illegible]

[illegible] బ్రదర్సు ఈసామియాబజారు, హైదరాబాదు-దక్కన్.

పెండ్లిపన్ను

రాజపుత్రస్థానములో షిహారీ అనే చిన్న సంస్థానమున్నది. నూరేండ్లకు పూర్వము ఆ సంస్థానంలో పెండ్లిపన్నుఅనేది వసూలుచేసేవారు. దానినిసంస్థానంవారే ఆపివేసి శతసంవత్సరకాలమైనది. మళ్లీయిప్పుడు సంస్థానం దర్బారువారికి పాతకాలంపన్నులు జ్ఞాపకం వచ్చినవి. పూర్వము మా ముత్తాతలకిచ్చినట్లుగా మాకున్నూ పెండ్లి చేసుకొనేవారంతా పిల్లకట్నం పిల్లవానికట్నం మాకుచెల్లించవలసిందని శాసించినారు. ఇప్పుడువారి ఆస్తిజప్తిచేస్తున్నారు. విచారణలేకుండా బంధించిమూసివేస్తున్నారు. మళ్లీమాట్లాడితే మర్దింపుతూ ఉన్నారు. ఈ అన్యాయాన్ని [illegible] ప్రజలు [illegible] మొరపెట్టుకొన్నారు.

బరోడా మహారాజుగారు

బొంబాయినుండి సంస్థానానికి వెళ్ళిరి

బరోడా మహారాజాగారు పుదుక్కోటరాజాగారిభార్యయగు సీతాదేవిఅనే ఆమెను విడాకుల అనంతరము బొంబాయిలో వివాహమహోత్సవము కావించుకొన్న సంగతి జగద్విఖ్యాతమై పోయినది కదా. శ్రీవారు తమనూత్నవివాహానంతరము గతవారమువరకు బొంబాయిలోనే వాసముచేస్తూయుండిరి. తదనంతరవృత్తాంతమునుగూర్చి ప్రెస్సు జర్నల్ పత్రికలలో ఇట్లువ్రాసినారు.

బరోడాశాసనసభను ధారాసభ అంటారు. అది సమావేశమయ్యేకాలం వచ్చినదా సభకు మహారాజాగారు వెళ్ళవలెనుకదా. ప్రజలయెదుట యెట్లువర్తించుకోవలెనుఅని రాజాగారికి ఆందోళన కలుగకుండా కొందరుముసల్మాను సలహాదార్లు వారిచేట్లుమూగినారట. "నిర్భయముగా దర్బారుకువచ్చి సాగించండి" అని [illegible]ఇచ్చినారట. ఒక బరోడాముస్లింలీగు సభ్యుడు ఒకప్రకటనచేసినాడట మహారాజాగారి పెండ్లిలో బ్రిటిషు ప్రభుత్వానికి ఏమిజోక్యములేదు అని అన్నాడట మహారాజాగారు సాధారణముగా అనుపస్థితప్రభువువారు తమరాజ్యములో ఉండేది చాలాతక్కువ తుదకు శ్రీవారు బరోడాచేరుకున్నారు, దీవాన్ గారు ధారాసభలో ఉపన్యాసమిచ్చేదియుండెను. నీవియ్యవలసినపనిలేదులే అని వారినాపివేసినారు. శ్రీవారాధారసభలో ఇట్లున్నారు. "ధారాసభవారుతామేసర్వత స్వతంత్రులమని అనుకొన్నారని తెలిసింది. అది అజ్ఞానవిలసనం మా సెలవుఅంగీకారంలేనిది యేదిన్నీ సభ నిర్ణయించకూడదని మీకు తెలియదా ఇప్పుడుండేమంత్రులుకాక మరొకమంత్రిని ఏర్పాటుచేస్తున్నా అని అన్నారు. మహారాజాగారి ముస్లింసలహాదార్లు ఇట్లుసలహాయిచ్చినారట. ప్రజలు తనస్త్రీతోయు వివాహవిషయమై ఎక్కువగా ఆందోళనంచేస్తే తానుతురకవాడై పోగలనుఅని బెదిరించుమని బోధించినారట.

మా అనుకరణ కూడదు

సీ. రాజగోపాలాచారిగారిప్పుడు మహారాష్ట్రములో సంచారముచేస్తున్నారు. [illegible] అను బొంబాయిరాష్ట్రములోని పెద్దసంస్థానంలో బహిరంగసభలో ఉపన్యసించుతూ ఇట్లన్నారు.

దేశీసంస్థానాలలోనివారు లోకమాన్యతిలకుగారి సిద్ధాంతాన్ని అనుసరించవలెను. ఇచ్చినదాన్నితీసుకోవలెను. ఇయ్యనిదానికై ఆందోళనముచేస్తూ ఉండవలెను. గుడ్డితనంగా బ్రిటిషిండియాలోని రాజకీయవాదులఅనుకరించరాదు. అట్లుచేయుటవారికి భయావహముగా నుండును. దేశసంస్థానాలకంటె బ్రిటిషిండియాను ప్రజలు సుఖంగానున్నారని అనుకోవద్దండి. "[illegible] బుచ్చనలోపల అచ్చన [illegible]" అన్నట్లుగా గుడ్డిలోమెల్లగా బ్రిటిషిండియా [illegible] విశేషము లేదు [illegible]

వకీళ్లనే బెదరించినారు

ప్రసిద్ధమైన జైప్రకాశ్ నారాయణగారికేసులో పనిచేయుటకుగాను లాహోరులో వకీళ్ళు బెదరిపోయివున్నారు [illegible] బొంబాయి నుండి [illegible] అనే బారిస్టరు గారు అక్కడికి వెళ్లి[illegible], [illegible] పోలీసువారు అరెస్టుచేసినారు. [illegible] మున్షీగారు [illegible] కేసులో[illegible] వెళ్లిరి. [illegible] ప్రభు[illegible] అడ్వొకేటు [illegible] [illegible] [illegible] [illegible] చారిత్రాత్మకమును [illegible] అజ్ఞాపించగా [illegible] పిటీషను [illegible] వారికేసులో జైప్రకాశ్ [illegible] మున్షీగారు కోర్టులో వాదించిరి.

బలహీనమైన బిడ్డలకు

[illegible]

బాలామృతము

పుష్టియున్ను బలమున్ను

ఆరోగ్యమును నిచ్చును

నవలలు-నాటకములు-కథలు

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమునువివమర్శి చెప్పునది. సరస్వతీగ్రంథమండలివారు 45 నవలలు, 11 నాటకములు, 25 కథలపుస్తకములు ఇంతవరకు ప్రచురించినారు. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

స్వర్ణమాలినీ వసంతరసము.

జ్వరము, కఫజ్వరము, క్షయ, కఫముతో రక్తముపడుట, గర్భిణులకు కలుగుజ్వరము, కఫము, దగ్గు, ఆయాసము, గుండెబరువు వీనినితగ్గించి గర్భస్థశిశువును పోషించును.

నెలకు సరిపడు 1 తులం మందు రూ 2 వి. పి.

ప్రధానకార్యస్థానము-- చరకాశ్రమము 95, అగ్రహారం - గుంటూరు.

వరంగల్ జిల్లా ఏజంట్లు:—

సుభాను మెడికల్ స్టోర్సు; [illegible]పేట, వరంగల్.

ఉర్దూ తెలుగు స్వబోధిని

నిజాం రాష్ట్రములోని ప్రతి ఆంధ్రుడు ఉర్దూ రానిచో చాల కష్టపడవలసియున్నది. రాష్ట్రపు ప్రతి కార్యమును ఉర్దూలోనే జరుగుచుండును. ఉర్దూ ప్రతి ఆంధ్రుడు నేర్చుట అత్యవసరము.

ఇట్టిబాధ నివారణకై "ఉర్దూ తెలుగు స్వబోధిని" యను కొనియాడతగిన చక్కని పుస్తకము నూతనముగా ప్రచురింపబడెను.

పేజీలు 150 వెల 1-8-0

వలయువారు:—
శ్రీరామా బుక్ డిపో
మార్కెటువీధి, సికింద్రాబాదు

హానిగలించు ఔషధాలనుండి జాగ్రత్త!

నిరపాయకరమై ప్రకృతిసిద్ధమైన "సెక్సోనా" ఉపయోగించండి. దీనిని పైపూతగా ఉపయోగించినయెడల అన్నివయస్సులవారికి పుంస్త్వమును కలిగించి వివాహిత జీవితమునుసార్థకముచేయును. ముసలివారలనుయువకులుగా చేయును.

నెం. 1బుడ్డి రు 3-8-0 స్పెషల్ బుడ్డి రు 5-0-0వలయువారు

కథియవార్ స్టోర్సు

సుల్తాన్ బజార్ హైద్రాబాదు, & జేమ్సుస్ట్రీట్ సికింద్రాబాద్.
మరియు మెయిన్ రోడ్, గుల్బర్గా.

అదృష్టమిచ్చు తాయెత్తు:

- మంత్రించి, యంత్రములతో, క్రియలతో తయారగును. దీనిధరించిన శనిబృహస్పతులు నవగ్రహాలు మంచివారై నీకు మేలుచేయుదురు, నీదురదృష్టము పోవును. వ్యవసాయకులకు పంటలు బాగా పండును. వ్యాపారముచేయువారికి వ్యాపారవృద్ధియై, ధనలాభమువచ్చును. విద్యార్థులకు పరీక్షలలో జయము కల్గును. నిరుద్యోగులకు ఉద్యోగముదొరకును. ఉద్యోగంలోనున్నవారికి ప్రమోషన్ అగును. గొప్పవారిదయ నీవు పొందెదవు. పాము, దొంగ, మృగం, దెయ్యం, విరోధిచే నీకు ప్రమాదములేకుండును: నీకష్టములు, గండములు తొలగును. వ్యాధులు నయమగును- ఆరోగ్యము, పుత్రసంతానము, సిరి, సంపద, సుఖము, సౌఖ్యము, ఐశ్వర్యము నిచ్చును. చాలామంది దీనిని తెప్పించుకొని మంచి ఫలితములను పొందుచున్నారు. దీనివెల రూ. 10 వీ. పి. గ పంపము. డబ్బు ముందు పంపండి.

పి. ఆర్. జనార్దనం నాయుడు, ఒంగోలు. [illegible] వ్రాయండి.

నేటి ఉత్తమ నాటికలు

వెల 1-0-0

నాటికల ఎంథాలజీ. తెనుగులో ఇదే మొదటిది. అన్నిబుక్షాపులలో దొరకును.

సంపాదకులు:- శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, ఎం. ఏ. గారు

తెనుగులో నేటివరకూ వచ్చిన తొమ్మండుగురు రచయితల ఉత్తమనాటికల సంపుటము.

వలయువారు పబ్లిషర్సు సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయవలెను.

వస్తుగుణ ప్రకాశిక

పేజీలు 1168

వెల [illegible]

ఆయుర్వేదశాస్త్రము, శివస్వర [illegible] సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో [illegible], తెలుగువచనమున [illegible] గుణగణములు, గొప్పఔషధయోగములు [illegible] గుణములభివర్ణింపబడినవి. రు 5-0-0 మనీఆర్డరుపంపు [illegible] తెలుపుకొనెదము. చార్జీలు [illegible] సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

హైద్రాబాదులో టీపరిభుత్వము

ఖమ్మంలో గొప్పమంది వర్తకులుచేరి సత్యనారాయణ అనే వర్తకుడు అపూర్వానవాడు అందరివలె దుకాణము మూయకుండా తెరచి కూర్చున్నందున తన్ను బహిష్కరించిరను నేరముపై కోర్టులో కలాం ౫౦రూ॥ అపరాధం విధించియుండిరి. వారు ఉన్నత న్యాయస్థానంలో పునర్విమర్శ చేయుటకై వినతిపెట్టిరి. వారివకీలు ఇట్టిపని నేరముకాదనియు బ్రిటిషిండియా కట్టిడిలన్నో తీర్పుయివ్వవనియు వాదించెను. సర్కారీవకీలుగారగు మహమ్మదహమదు ఒకమారు నిందితులపై బ్రహ్మాస్త్రమును ప్రయోగించెను. ఈకోమటియువకులు న్యాయశాసన శాసనములాయించి ప్రభుత్వాన్ని వీరు ప్రభుత్వంస్థాపించి ప్రజారక్షణ శాసనమనకు రేకముగా వర్తించినారు. కావున శిక్షపొందదగినదే అని వాదించినాడు తీర్పుఇంకా కా...

... ...

ఖమ్మంతాలూకా తిర్మలాపాలెం గ్రామకమిటీ స్థాపించి కార్యకర్తలను ఎన్నుకోనైనది.

* *

ఖమ్మంతాలూకా అరెంపుల గ్రామ ప్రాథమికసభ్యుల సమావేశమునరిపి కార్యకర్తలను ఎన్నుకొని గ్రామకమిటీ స్థాపించనైనది.

* *

ఖమ్మంతాలూకా కొక్కిరేణి గ్రామకమిటీ ప్రాథమికసభ్యుల సమావేశములో ఎన్నుకోనైనది.

౧౬-౫-౧౯౩౩ తేదిసాయంకాలము గూడూరు (తాలూకా జనగాము) ఆంధ్రమహాసభ గ్రామ కమిటీ తాలూకా ఆర్గనైజరగు శ్రీజగన్నాధరెడ్డి అధ్యక్షతన సమావేశమై స్థాపింపబడెను. కమిటీ కార్యవర్గము ఎన్నుకోబడెను.

సింగరేణి కాలరీల తాండూరుశాఖలోనిగుమాస్తాలు, ఫిట్టర్లు, కమసల్లు, విద్యుత్పనివారు, మున్నగు కార్మికవర్గమంతయున్నూ కొండూరు కాలరీ నుండి బయటికి సర్కారుసెలవులేనిది పోకూడదు.

గో ప్ప దాన ం

జొల్నా నివాసులగు శ్రీమురారీలాల్ గారు తమపుత్రుని వివాహసందర్భములో కేశవస్మారకోన్నతపాఠశాలకు ౫౦౦ రూ॥ విరాళమునిచ్చిరి.

* *

౧౬నుండి ౨౩ఫిబ్రవరివరకు ఒకవారముభాగ్యరెడ్డిగారి స్మారకసభలు సికింద్రాబాదు హైద్రాబాదునగరాలలో చేయుచున్నారు.

దత్తాత్రేయప్రసాదు అనువారు నిజామాబాదులో అర్యసమాజ్ కాన్ఫరెన్సులోపక్షేపణీయముగా ఉపన్యసించినందులకు మున్సిఫ్ కోర్టులో చాలాన్ చేసినారు.

* *

గ్రామాలకు కిర్సనాయిలు పంచదార సప్లయి.

ఖమ్మంమెట్టుచ౧౧-౫-౧౯౩౩ఫ

ఖమ్మంమధిర తాలూకాలలో రెండుసంవత్సరములనుండి గ్రామాదులలో కిర్సనాయిలు,పంచదారసప్లయిలేక యుండెను.తాలూకా గ్రామములోనుయింకా అచ్చటచ్చటకొన్ని గ్రామములలో కిర్సనాయిలు, పంచదార డిపో దుకాణములు యివ్వబడెను. వాటిమంతేఅన్ని గ్రామముల ప్రజలకు సప్లయిలేక పోగా డిపోదారులు, దొంగలెఖలు వ్రాసిఅధిక లాభాలకుకిర్సనాయిలు పంచదార దొంగతనంగా అమ్ముకొనుచుండిరి. సదరువిషయము మోపరెంగల్ సుబేదారుసా॥ఖమ్మం మకాంవచ్చినప్పుడు శ్రీయుత పెడిపల్లి హనుమయ్యచౌదరిగారి యాజమాన్యమున కొందరురైతులు ఒకవిజ్ఞప్తి దరఖాస్తుశ్రీవారి కర్పించుచుపల్లె గ్రామము అన్నిటికి అగ్రామాల లోనిగిల్లావసూలు కమిటీవారికిపంచదారకిర్సనాయిలు యిచ్చినచో, వారుగ్రామంలోనిఆరకలలెక్కయిండ్లలెక్కలెంటపంపియిచ్చెదరనిమనవిచేసుకొనిరి. ఆదేవిధంగాసప్లయి చేయుటకునుబేదారుగారు దువ్వంతాలూకాదారు ఖమ్మంగారికి ఆజ్ఞాపించినారు. వెంటనేమన్యం తాలూకదారుసదరు పనియిందునిమిత్తమై కిర్సనాయిలు పంచదార అన్నిగ్రామాలకుసప్లయి చేయుటకు ఏర్పాట్లుచెయు చున్నారు.

కొజట్లఖమ్మం మధిరతాలూకా గ్రామాల గోనిగిల్లావసూలు, కమిటీసభ్యులులేక యితరవ్యక్తుల వ్యక్తులనుకోరునదేమనగా, తాము వెంటనుగ్రామముల నుండిదరఖాస్తులు దినాలు తాలూక దరుసాబుగారికి పంపించినారి కొన్నట్లు పొందికిర్సనాయిలు లేకయిబ్బంది యున్న వారిగ్రామస్థులకు తోడ్పడగలరు.

కె. వెంకయ్య చౌదరి

శ్రీకాకతీయ కళాసమితి ఓరుగల్లు

హనుమకొండ

ఈసమితి ౨౫-౧-౫౬ఫ.నాడు శ్రీయుత ఆర్ వీరామారావు కె.కాశీనాధంపి.వి.సదాశివరావు మున్నగు వారలచే స్థాపించబడినది:—

(సమితి ముఖ్యోద్దేశములు)

సభ్యులలో కళాభిరుచినికలిగించుట సంగీత సాహిత్య, చిత్రలేఖనాదికళల, గూర్చిన ఉపన్యాసములాజరుపు కొనుట.

ప్రఖ్యాత కళోపాసకులను, విద్వాంసులను, సత్కరించుట వారిఉపన్యాసముల వలనజ్ఞానము గడించుట.

ఉచితసంగీత పాఠశాలనుతెలకొల్పుట స్థానిక విద్వాంసుల సహాయ్యమున త్యాగరాజ స్వామి ఉత్సవము జరిపించుట-కళాసంబంధ పుస్తకాగారమును నెలకొల్పుట—

ఈసమితి స్థాపించికొలది దినములు అయినను పనిమాత్రంఅతి చురుకుగను నిపుణముగను సాగుచున్నది. యీసమితియాజమాన్యమున ధనసహాయమునకై కాకతీయనాట్య మండలిఅనునొక దానిని స్థాపించినాటకములప్రదర్శించిఅవచ్చుఆదాయము సమితి పోషకర్త్వమునకై వినియోగింప బడుచున్నది. యింతవరకుపై నాట్యమండలి వారుమధుసేవ రామదాసు, రెండునాటకములను మూడుపర్యాయములు ప్రదర్శించిరి పైనాటకముల, యందు ప్రధానపాత్రను ధరించినశ్రీయుత కాశీనాధంగారు ప్రతినాటకమునకు టిక్కట్లువ్యాన్యాసము చేసియు నష్టమురాకుండా సమితిఅభివృద్ధికై పాటుపడుచుండుటేగాక వీరుచాలామందిని సభ్యులుగనొనర్చుచు కడుంగడు ప్రయత్నముల నొనర్చుచున్నారు.నాధుగారే తాత్కాలిక కార్యదర్శిగా పనిచేయుచున్నారు. యీసమితియందు దాదాపు యిప్పటివరకు ౬౦సభ్యులున్నారు నెలకురూ౨౦ ఆదాయమువచ్చుచున్నది.యీసమితియందు స్థానిక విద్వాంసుల సన్మానములు జరిగినవి. యీసమితి నాటకములవలనను విరాళములవలననుచందాలవల ననుదాదాపు రూ౧౫౦ంగడించి వినియోగించనైనదిస్వల్ప కాలమునందే శ్రీత్యాగరాజ ఉత్సవము జరుపనిశ్చయించి శ్రీత్యాగరాజమండలి, నొకదానినిస్థాపించిస్థానిక విద్వాంసులగు బ్ర.శ్రీ మడిగొండ వీరభద్రయ్య గారిని అధ్యక్షులుగను, బ్ర.శ్రీసదాశివయ్యగారిని కార్యదర్శిగాను, బ్ర శ్రీమడిగొండ మల్లనారాధ్యులు గారిని కోశాధ్యక్షులుగన్నునియమించనైనది. త్యాగరాజస్వామి ఉత్సవమునకై రామదాసు నాటకము ప్రదర్శింపనైనది.

వరంగల్

ఇచ్చటి వైదిక సంస్కృతకళాశాలకు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు శ్రీయుత ఎన్-కే. రావు వకీలుగారున్నూ ఫిబ్రవరి ౨౨-౨-౩౩ తేదిన దయచేసి అక్కడివిద్యార్థుల విద్యావిధానముల బాగుగా పరిశీలించి సంతోషించిరి. మరియు కొన్ని సూచనలను అభిప్రాయబుక్కున దు సూచించిరి. వీరికిమేమెంతయో కృతజ్ఞులము-

వాకేటి లక్ష్మీనరసింహాచార్యులు

లోబడండి!

అహమ్మదాబాదు జిల్లామెజిస్ట్రేటు తొమ్మిదిమంది కాంగ్రెసువాదులపై ఒకఆజ్ఞను ప్రసాదించినారు. వారిని పోలీసువారు విచారించుచున్నారు. వారు కనబడకుండా దాగినారు. కావున వారికి మూడవసారి తెలుపుటయేమనగావారుతిరుగుబాటు ఉద్యమంలోపాల్గొన్నవారు. ఒకనెలలోపల వారు కోర్టులోహాజరుకావలెను, కాకపోతే ఏడేండ్లవరకు జెయిలుశిక్ష వారిపైవిధింపవలెను.

ఈజొన్న లెట్లాతినవలెను?

సూరతునగరంలో సర్కారువారు సప్లయిచేస్తూఉన్నజొన్నలు చాలాఅధ్వాన్నముగా ఉన్నవనీ, అవి తినేదానికి యోగ్యంగాలేనేలేవనియు ప్రజలు మొత్తుకొంటున్నారు. సహకారసంఘము దుకాణాలవారు తమ కమ్మకానికిచ్చినవారు జొన్నలను వాపసుతీసుకొని సర్కారువారు తమకు మంచిజొన్నలియ్యకుంటే దుకాణాలను మూసివేస్తామని అంటున్నారు.

గోలకొండగ్రంథాలయము

ఉత్తరగీత

కవి: ఆల్లూరి రాజేశ్వరకవిగారు. ప్రాప్తిస్థానము, కవిగారు పరిటాల, మధిర తాలూకా పుటలు ౩౬ వెల రాణాలు

ఈ గ్రంథముద్రణమునకగు వ్యయమంతన్నీ శ్రీ జమలాపురము సూర్యనారాయణరావుగారు భరించినారు, భగవద్గీతానంతరము మరొకమారు శ్రీకృష్ణుడు అర్జునకు బోధించినతత్త్వాలు సంస్కృతమునుండి వీరు అన్నింటిని కందమాలతో తెనిగించినారు, ఈగ్రంథముపై విశ్వనాధసత్యనారాయణగారు చెళ్లపిళ్ళ వెంకటశాస్త్రిగారు, శ్రీపండిత చిII వీరభద్రశర్మగారు ఇతరులును చాలామెచ్చుకొని సదభిప్రాయాలిచ్చినారు. వేదాంతయోగతత్త్వాలందు అభిరుచికలవారికిది యుపయుక్తముగు గ్రంథము- కవిత బాగుగానున్నది, కవిగారు ఇదివరలో ఇట్టివిమరికొన్ని గ్రంథాలు ప్రకటించియుండిరి, వీరికి వేదాంతమందే అధికాసక్తిగానుండినట్లు వీరి రచనలవల్ల విశదమగును-

చందాదారులకు సూచన

మాకార్యాలయమునకు షికాయతు ఉత్తరములు వ్రాసేవారు తమ చందా నంబరు లేక రూపాయిలు చెల్లించిన తేది తెలుపవలెను. అట్టివాటికే జవాబు వ్రాయనగును. మా జవాబు కోరువారు జవాబుకార్డుగాని స్టాంపులుగాని పంపినచో జవాబు వ్రాయబడును. తమ చిరునామాలు సరిగాను విడి విడిగాను వ్రాయండి.

ఇట్లు

మేనేజరు గోలకొండపత్రిక

రైల్వే రేట్ల హెచ్చింపు

నూటికి ౨౫ ప్రకారం హెచ్చించుతారు

౧ ఏప్రిల్ ౧౯౪౪ నాటినుండి రైల్వే ప్రయాణీకుల టిక్కెట్ల రేట్లలో నూటికి ౨౫ ప్రకారము ఎక్కువ చేయబడును. అనగా రూపాయికి నాలుగణాల ప్రకారం ఎక్కువగును. ఈవిధంగా చేయుటవల్ల ముందుసంవత్సరం ౧౦ కోట్ల రూపాయిల లాభం ప్రభుత్వానికి కలుగుతుంది అని ఢిల్లీ శాసనసభలో ప్రయాణశాఖ మంత్రియగు జెంకాల్ ఆనేవారు చెప్పినారు. పోయినసంవత్సరం శాసనసభలో బజెటు అంగీకారముపొందినప్పుడు రైల్వేలలో అనుకొన్న దానికంటే ౭౫కోట్ల ౭౩లక్షల రూపాయీల ఆదాయం యెక్కువగా లభించినది. పోయినసంవత్సరంనుండి యింతవరకు ఒక సంవత్సరకాలములో ఇండియాలో రైళ్ళనుండి ౧౫౭ కోట్ల రూపాయీలు వచ్చినవి. వ్యయం ౧౦౭ కోట్లు. ఇంచుమించు ౫౦కోట్లరూపాయీల నికరాదాయము వస్తున్నది. ఇప్పుడు యెక్కువ ఆదాయం వచ్చినను దానిని యుద్ధము ముగిసినతర్వాత ఏమేమో సద్వినియోగం చేస్తాము లేఅని ప్రభుత్వమువారంటున్నారు. ముందుకాలములో రైల్వే ఇంజనులు యింగ్లాండులో సిద్ధముచేయకుండా హిందూస్థానములోనే సిద్ధంచేస్తారట. మూడవదర్జా ప్రయాణీకులకు యేమేమో సౌకర్యా లేర్పాటు చేస్తారట.

—

రైలు రేట్లపై సభ్యుల క్రోధం

ఢిల్లీశాసనసభలో రైల్వేశాఖా మంత్రియగువారు ముందునుండి రైల్వేటికెట్లపై రూపాయికి ౪అణాలు హెచ్చింపు చేస్తాము అని శాసనం ప్రవేశపెట్టెను. దానిపై సభ్యులు తమఆగ్రహమును వెలిబుచ్చిరి. ఈ పన్ను మొదటిది ఇట్టిహెచ్చింపుపన్నులు ఇంకాఎన్ని పన్నులు ప్రవేశపెట్టుదురని అంటున్నారు. రైల్వేటికెటుధరల హెచ్చింపువల్ల వచ్చేఆదాయమును ముందుకాలంలో చేయువృద్ధికిగాను నిలువపెట్టుదుము. ఈ కారణమునుబట్టి వేవారుంటారా అని అనగానే ఒకవ్వో! ఒహో హో! వినుడు! వినుడు! అనిసభ్యులు కేకలువేసిరి. ఇప్పుడుప్రయాణీకులిచ్చే పైకంయుంచుకొనుటవల్ల యోగక్షేమమని అనగానే "ప్రయాణికులు చచ్చినతర్వాతనా?" అని మిత్రాగారడిగిరి. ఒక రూపాయికి పావలా మాత్రమే హెచ్చింపుఅనగానే ఛీ!ఛీ! సిగ్గుచేటుఅని సభ్యులు కేకలువేసిరి. సభ్యులంతా ఈ శాసనాన్ని అంగీకరించవలెను. అని రైల్వేమంత్రిఅనగానే లేదు లేదు! ఎన్నటికిన్ని అంగీకరించుట లేదు! అని సభ్యులు ప్రతిధ్వనించిరి.

—

పరలోకగమనుడు ఇంగ్లాండులో!

హిందూస్థానమునుండి ప్రచారార్థమై యెందరో మహాశయులు వెళ్లినారు. ఇటీవల పరలోకగమనుడు ఇంగ్లాండులో ప్రత్యక్షమైనాడు. అతనిపేరు ఏ. కే. పిల్లై అట! ఈనుసామధేయు డెవ్వరో యేమో యిప్పుడేవారు ముందుకు నెట్టుకొని వస్తున్నారు. మహాత్మా గాంధీని, కాంగ్రెస్సును దూయుట వారి ప్రచారవిధానమట.

—

మూడణాల బ్రదుకు

మద్రాసుపట్టణములో ఇప్పుడు ౫ లక్షలమంది యున్నారని తేలినది. ఆ నగరజనుల ఆదాయ విశేషాలనుగూర్చి విచారణలు చేయగా అందు సగముమందికంటే పైగా దినానికి సగటున మూడు అణాలనుమాత్రమే ఆర్జించుచున్నారట! ఈయుద్ధకాలములో వారెట్లు జీవించుచున్నారో యేమో!

చిన్న సంస్థానాల అప్పగింత

భారతదేశములో చిన్న చిన్న సంస్థానాలు చాలాఉన్నవి. వాటికిప్రత్యేకాధికారులు ప్రత్యేక వ్యక్తిత్వముండుటనాటికేనష్టం. అందుచేత యిప్పుడు పార్లమెంటులో చిన్నచిన్న సంస్థానాలను ఒకచోచేర్చుట మరియు వాటినిదగ్గరి పెద్దసంస్థానాలకప్పగిచెప్పుటఅనుశాసనము ప్రతిపాదితమైనది ముఖ్యముగా కాఠియవాడ్‌లోను గుజరాతులోను ౪౦౦ చిన్నచిన్న పిల్లసంస్థానాలున్నవి. వాటికంతా యీ శాసనంవర్తించును. ఈనిసమీపంలోఉండే బరోడాసంస్థానంవాళ్లు నసంస్థానాలనుపట్టిఉందురట. ఈవిధానం చాలా బాగుంటుందని ఇండియా సహాయమంత్రిగారు పార్లమెంటులోఅన్నారు. అందుపైసాంగుటలాఆనేసభ్యుడు తీవ్రముగా ప్రతికూలించినాడు. బరోడానవనగరు సంస్థానాలు మంచిసంస్థానాలుగానుండినవి. కాని అవి నిరంకుశపరిపాలనములో ఉన్నవి. తమతాతగారి యిప్పటిబరోడామహారాజు బాగారాజ్యంచేసేది పరీక్షకురానలసిఉంటుంది. అదే విధముగా నవనగరు క్రొత్తరాజాయున్నను మరం పాలకుడని రుజువుచేసుకోవలసి యుండును. ఈ శాసనం భయంకరంగాఉన్నది ఈ చిన్నసంస్థానప్రజలనూ, అక్లైభాగంచుమన్నారు ప్రజలఅభిప్రాయాన్ని మొదలు తెలుసుకొనుట అవసరం.

హైలీఅనే ఆయన ఫాంగుటన్ను గారిని సమర్థించుచూ ఇట్లన్నారు కొన్నిసంస్థానాలలోవృద్ధి కాలటిగా అవిప్రజాపాలనకుఅనుకూలించినవి కావు. చాలామర్యాదపరిపాలన మూలానకొన్నిమారులు సామ్రాజ్య ప్రభుత్వమువారు కొందరిప్రభువులను గద్దెనుండితొలగించిరి. ఈచిన్నసంస్థానాలను పెద్ద సంస్థానాలకు అప్పగించేది బాగాలేనిపక్షాన వీటిని బ్రిటిషిఇండియాలోకలిపి వేయవలెను. అట్లాచేయకూడదని ఏమైనాసంధులలో వ్రాసినారా?

మొత్తానికి చిన్న సంస్థానాలను పెద్ద సంస్థానాలను అప్పజెప్పుటకేపార్లమెంటువారు తీర్మానించనున్నారు.

—

బర్మారంగము

జపానువానితో ప్రతిఘటనకింకా సిద్ధంకాలేదు

డెయిలీహెరాల్డుఅను ఇంగ్లాండుపత్రిక బర్మాలోని అరకాణవద్ద సంకులసమరము జరుగుతూ ఉండేసందర్భాన్ని పురస్కరించుకొని యిట్లు వ్రాసినది.

ఉన్నదున్నట్లు చెప్పవలెనంటే మిత్రరాజ్యాలవారు తూర్పులో జపానుతో ప్రతిఘటించుటకు తగినంతశక్తి సామర్థ్యవిశేషాలు అలవరచుకొనినవారుకారు. జపానువారు మహాతీవ్రముగా ప్రతిఘటించేది మనమెరిగియుండవలెను. యూరోపులోని జర్మనీవారిని నాశనంచేసినవెంటనే ఆసైన్యాన్నిఅంతా జపానుమీదికిత్రిప్పవలసినదే, యదార్థము చెప్పవలిస్తే తూర్పుసేనలకుసేనానులైనమౌంటుబేటన్‌గారు మార్షల్ ఆర్ధరుగారు జర్మనీపడేవరకు తూర్పురంగములో కొన్నికోటలలోసిద్ధముగా పట్టుకొని యురోపుసైన్యాలకొరకుచూస్తూ ఉండవలసినవారే.

—

హైదరాబాదు నిజాంకాలేజివారుగురువారమునాడు కాలేజి వార్షికోత్సవమునుచేసిరి. ఆసందర్భములో ఘ. వ. శ్రీబీరారు యువరాజుగారు అధ్యక్షతవహించిరి కాలేజి ప్రిన్సిపాలుగారైన సయ్యదు అలీఅక్బరుగారు శ్రీవారికిస్వాగతమిచ్చుచు కళాశాల యీ ౩౦ ఏండ్లనుండి చాలా ఘనముగా వృద్ధిపొందినదనియు ప్రాతవిద్యార్థులు దానిపై చాలాశ్రద్ధవహించిరనియు, తెలిపిరి ఈసంవత్సరము ఆటలపోటీలలో పాల్గొని గెలుపొందినవారికి శ్రీవారు బహుమతులీయ్యవలని అర్థించిరి. ఆదేశముగా శ్రీబీరారు యువరాజాగారు బహుమానములను పంచిపెట్టిరి.

* *

రామాయణ విశేషములు

కర్త: సురవరము ప్రతాపరెడ్డిగారు

౧౦౦ ప్రతులు మాత్రమేకలవు.

ఇందు శ్రీ రెడ్డిగారు రామాయణకాలము, వానరరాక్షసు లెవరు వాల్మీకి భూగోళము రామాయణకాల సాంఘిక స్థితి, మున్నగుసూత్రులలో బహువిషయములు సూక్ష్మముగాపరిశోధించి చాలా ఆశ్చర్యకర విషయాలను వెల్లడించినారు. ప్రతిగ్రంథాలకును తెప్పించుకొనవలెను. ఒకరిజ్డరుబుద్ధిమంతులు వీ.పీ. వాపసు చేసినందున ఇక వీ.పీ. పంపుటలేదు. ఆఫీసులోకిసికొన్న ప్రతిగ్రంథము ౧-౪-౦ టపాలో కోరినవారుముందుగా ఎరూ॥ మనిఆర్డరు చేసిన పంపుదుము. లేకున్న పంపుటలేదు.

గోలకొండ పత్రికాలయము

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరునెలలకు „ 3-10-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా కల్దారు
విడి ప్రతిక 0-1-3
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominionns
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No 79

Published on every Monday and Thursday· Hyderabad· Dn·

21— 2—1944

వివిధ వార్తలు

వివిధవర్గాలసభను మాళవీయగారు ఏలిపించు చున్నారు. ఆసందర్భములో జిన్నాగారినికూడా కలిసి అందుచేయుట కాహ్వానించుచున్నారు. కాని జిన్నాగారు చేరేలక్షణంకానరాదు. బ్రిటిషువారి వలె జనాబ్ జిన్నాగారున్నూ గాంధీమున్నగు కాంగ్రెసువారిని తమఅగస్టుతీర్మానాన్ని వాపసు తీసుకోండిఅని అజ్ఞాపించినారు. అట్టివారు ఇట్టిసభలోచేరుతారనేది చాలాఅనుమానమే అని అంటున్నారు.

*   *

శ్రీ రాజాగోపాలాచారిగారు సాంగ్లీలో ఒక సభలో మాట్లాడుచూ హిందూముస్లింసమస్యను యెట్లైయినా యొంతవిలువైనానిచ్చి పరిష్కరించుకోవలెను అని ఉపన్యసించిరి.

*   *

తెలింగాణలో మైమన్సింగుజిల్లాలో నిర్బంధోదితప్రారంభవిద్యను ప్రవేశపెట్టినారు.

...   .

మద్రాసుకు సమీపంలో 13 ఫిబ్రవరినాడు రెండు మాల్ రైలుబండ్లు ఢీకొన్నవి. 10 డబ్బాలు చెడిపోయినవి, ఎవ్వరున్నూ ఆపాయంపొందలేదు.

...   .

బంగాళాఖాతములో "రుడాల్" అను ఇంగ్లీషు వారి ఓడను జపానువారు ముంచినారు- ఓడలోని 20 మంది చచ్చిపోయినారు.

...   .

బెంగాలులో నిర్బంధితులైన వ్యాలో 30మంది బంధీకృతులు బెంగాలు క్షామక్షోభములని చేము క్షామపీడితుల సేవను చేస్తాము వదలిపెట్టుతారా అని విచారించిరి అందుపై ప్రభుత్వమువారు "నహి" అనిఅన్నారు-

*   *

మహారాజ్ కిషన్ ప్రసాద్ మహారాజాగారు కాశీనాగరీ ప్రచారిణీసభవారు సిద్ధముచేయుచున్న సాంకేతిక హిందీనిఘంటువుకుగాను 10000 రూపాయిల దానమిచ్చినారు.

—

పార్లమెంటులో ఇంగ్లాండు విదేశాంగ కార్యదర్శియగు ఈడెన్ గారు మాట్లాడుచు ఈరాఖున్నూ, అబిసీనియాయున్ను స్వతంత్రదేశాలే వాటి అంతరంగిక విషయాలలో తాము జోక్యముకలిగించుకోరనియు అబిసీనియా దేశమును వృద్ధిపొందే దానికి బ్రిటీషువారు సహాయముమాత్రం చేస్తున్నారనియు చెప్పిరి.

...   .

భానుమబోసు అన్నగారగు శరత్చంద్రబోసుగారి విడుదల విషయములో బెంగాలుప్రభుత్వాన్ని శాసనసభలో విచారించగా ఆవిషయముగా ఏ కేమిన్నీ జోక్యములేదు. కేంద్రప్రభుత్వంవారినివిచారించుకోవలెనండి అని మంత్రిగారన్నారు.

...   .

ఢిల్లీ శాసనసభలో హిందూస్థానములోని కొందరి పారిశ్రామికప్రముఖులను విదేశాలకంపువిషయములో ప్రభుత్వముతో ప్రశ్నోత్తరాలు జరిగెను.

ప్రశ్న — వారిని రష్యాకుపంపుతారు
ఉత్తరం — ఇప్పుడులేదు
ప్రశ్న — ఎందుకండీ?
జవాబు — చాలాచాలా కష్టాలున్నవి
ప్రశ్న — ఇంగ్లాండు పొయ్యేదానిలో కష్టంలేదా?
జవాబు — అది సులభంకష్టములేదు; కాని రష్యాకేక జపానుకుపోవుట కష్టమే.
ప్రశ్న — జపాను, రష్యా రెండున్నూ సమానమేనా అయితే?
జవాబు — నాఅర్థమదికాదు.

...   .

సింధురాష్ట్రములోని కరాచీనగరానికి నీటి యిబ్బంది చాలాయుండుటచేత యుద్ధకాలమైనా సరే అని లెక్కపెట్టకుండా చాలాచాలా తొందరగా ప్రణాళికను సిద్ధముచేయించి ఒంమైళ్ళ దూరములో వారే సింధూనదినుండి కాలువతీసి నగరానికి త్రాగుడునీటి సప్లయిచేయించుటను వెంటనే ప్రారంభించుచున్నారు. ఈ కాలువను ఒకకోట్లుమించిన వ్యయము కానున్నది.

...   .

కలకత్తానగరములో అకటిచాపు రోగ జబ్బు చూపేయున్నవి. దినంతోంటిమంది చస్తున్నారు. కలకత్తానగరంలో 10 మంది బుధవారమునాడు 8మంది చనిపోయిరి. ఆ మందిని చావసిద్ధమైన

వారిని ఆసుపత్రులలో చేర్చినారు. బుధవారమునాడు 21 మందినిచేర్చిరి.

...   .

ఢిల్లీశాసన సభలోఇంతలో ఉద్యోగం నుండి ఉపకార వేతనంపైస్వదేశానికి వెళ్ళిపోవుచున్న మాక్స్వెల్ మంత్రిగారినిసభాపతిగారు వారిని గుణగణా విశిష్టతులనుపొగడు చుండిగాపండిత హృదయనాథ కుంజ్రూగారుఫుండీపీ రేహిందూస్థానానికి చాలాచాలాసేవలు చేసినారనిఅంటున్నారు. అవితమరిసొంత అభిప్రాయాలుకావాలెను ఈసభవారివికావుకదా! అని మెల్లగా తెల్పబెట్టినారు సభాపతిగారుసర్దుకొని అవునండి అందరికిన్ని ఒకేఅభిప్రాయ ముంటుందా అభిప్రాయభేదముండవచ్చు. సభలోనిఅధిక సంఖ్యాకుల పక్షాననే మాట్లాడుతున్నాను అనిఅనుకోండి అని అన్నారు-

*   *

పంజాబు జెయిలునుండి జయప్రకాశ్ నారాయణగారు విజయలక్ష్మీపండిటు గారికిఆమె భర్తగారి మృతినిగూర్చి సానుభూతి లేఖనువ్రాసిరి- మరియు గాంధీజీతో ఆదేవదాసుగారు జెయిలులో కలసినప్పుడు ఆమెకు సానుభూతి తెలుపమనియు ఇకమీద ఆమెచర్యలలోనే ఆమెభర్త వ్యక్తుడగుననియుచెప్పి పంపినారు.

—

సరోజనీదేవిగారిపై సవాల్

శ్రీయుతసరోజనీ నాయుడుగారు బ్రిటిషిండియాలోని పర్యటనము నుండితిరిగి హైదరాబాదు నగరానికి వచ్చినారు,వారిటీవల బ్రిటిషిండియాలో కాంగ్రెసును గూర్చియు,గాంధీజీని గూర్చియుఇచ్చిన ప్రకటన ప్రపంచమంతటను సంచలనము కలిగించినట్లున్నది. ఇంగ్లాండులోనిపార్లమెంటు సభ్యులలో కార్మిక పర్యటన సభ్యులలో ఒకడు ఈక్రిందివిధముగా సంతకముచేసి శ్రీసరోజనీదేవిగారికి తంతియిచ్చినారు.

"హిందూస్థానానికి కట్టుస్వాతంత్ర్యము రావలసియుండెనా. అవియయాన్ని మాఇంగ్లాండుకు వచ్చినప్పుడు స్పష్టముచేయ గలుగుదురా?ఆట్లు సిద్ధపడినచో మేముబ్రిటిషు ప్రభుత్వాన్ని నీకు వచ్చుటకు కావలసినసెలవు సౌకర్యాలుఇచ్చుటకుకోరగలము"

—

ఇంగ్లీషుసామ్రాజ్యాన్ని తిట్టగూడదు

వార్డుఆనే ఆయనఆస్ట్రేలియాలోని మంత్రులలో ఒకమంత్రి, ఆతడుహిందుస్థానములోనిబ్రిటిషుప్రభుత్వాన్ని తిట్టినాడు, ఇంగ్లీషువారుఫ్రెంచివారులిల్లా స్వాతంత్ర్యమనే ఆదర్శానికియుద్ధము చేయుటలేదనివారు తమస్వార్థానికి మాత్రమే యుద్ధము చేయుచున్నారనియు అతడుప్రకటన చేసినాడు అందుపై అచ్చటశాసనసభలో ఒకసభ్యుడుఇప్పటి ఆస్ట్రేలియా మంత్రివర్గముపై అభిశంసనతీర్మానము ప్రవేశపెట్టెను. మనబ్రిటిషుమిత్రులను ఈవిధముగా విమర్శించుట మనదేశానికిఅప్రతిష్ఠ కావునఈ వార్డుఆనే మంత్రినివెంటనే తొలగించి వేయవలెనని నదిఅని తీర్మానప్రవేశ పెట్టెను. కానితీర్మానంఓడి పోయెను.

—

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Pratap Reddy, B.A., B. L.